క్లుప్తంగా

పంటల బీమా విడుదల

అంబాజీపేట: ప్రకృతి వైపరీత్యాల కారణంగా అరటి పంటలు నష్టపోయిన రైతులకు డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా రూ.94.77 లక్షలు విడుదల చేసినట్లు మండల వ్యవసాయాధికారి సీహెచ్‌డీ విజయ్‌కుమార్ తెలిపారు. 2022కు సంబంధించి మండలంలోని 1918 ఎకరాలకు గాను 1358 మంది రైతులకు రూ.94.77లక్షలు పంటల బీమా వచ్చిందన్నారు. ఇప్పటికే క్రాప్ ఇన్సూరెన్స్ వివరాలను ఆయా గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించామన్నారు. రైతులు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఏఓ కోరారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

అంబాజీపేట: స్థానిక శాఖా గ్రంథాలయంలో గత నెల 18వ తేదీన అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు పంపిణీ చేశారు. సీనియర్ విభాగంలో ఎల్.నవ్యకళ, కేవీవీ సత్యనారాయణ, కె.ఏకపల్లి, జూనియర్ విభాగంలో ఏఎల్ ప్రసన్న, ఎస్.షర్మిల, ఎస్.హరితసాయి దుర్గ, సబ్ జూనియర్స్ విభాగంలో ఎస్.సహజ, పి.లక్ష్మీమణికంఠ, కె.భవ్య వెంకటలాస్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల్లో నిలిచారన్నారు. అంతకు అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ జి.శ్రీనివాస్, రీడర్స్ ఫొరం సభ్యులు వీరిన గోపాల, యర్రంశెట్టి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం రోశయ్యకు నివాళి

మామిడికుదురు: మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు బస్టాండ్ కూడలిలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, వర్తక సంఘం నేతలు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అప్పనపల్లిలోనూ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య జయంతి జరిగింది. కార్యక్రమాల్లో మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల కృష్ణమోహన్, ఆకే రాజా, లక్కింశెట్టి బాబు, నుదురుమాటి సత్యమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో అమలు చేసిన ఏకైక ప్రభుత్వం

సఖినేటిపల్లి: గడప గడపకు వెళ్లి మేనిఫెస్టో చూపించి మరీ హామీలు నెరవేర్చామని చెబుతున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం మోరిలో ఎమ్మెల్యే రాపాక అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాలు రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ పి.లక్ష్మీ పద్మ మంగతాయారు, ఎంపీటీసీ జాన సూర్యావతి, వీవర్స్ సొసైటీ చైర్మన్ జాన శంకరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ అడబాల బ్రహ్మాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.త్రిమూర్తులు, శివాలయం చైర్మన్ జాన సునీల్, నాయకులు వలవల రాంబాబు, పి.భగవాన్ శ్రీనివాస్, భట్టు దుర్గారావు, కె.అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులంతా ఉన్నత స్థితికి చేరుకోవాలి

ఆలమూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మంగళవారం పాఠ్య, నోట్ పుస్తకాల పంపిణీ జరిగింది. ప్రిన్సిపాల్ ఎస్‌వీ ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఉన్నత విద్యాధికారి ఎస్‌వి..సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఆయన కళాశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్‌పాసుల అందజేత

ఆలమూరు: గ్రామంలోని బాలుర సమీకృత వసతి గృహం (హాస్టల్)లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు అందజేశారు. స్థానిక హాస్టల్ నుంచి కొత్తూరు సెంటర్‌లోని పాఠశాలకు రెండు కిలోమీటర్ల దూరం ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు స్పందించి విద్యార్థులకు ప్రతి నెలా ఆర్టీసీ బస్సు పాసుల ఖర్చును భరించేందుకు ముందుకొచ్చారు. దీంతో ఆయన సమకూర్చిన నిధులతో ఏర్పాటు చేసిన బస్‌పాస్‌లను ఆయన మంగళవారం విద్యార్థులకు అందజేశారు. గుమ్మిలేరులో అనారోగ్యంతో బాధపడుతున్న రెడ్డి బుల్లెబ్బుకు రూ.20 వేలు ఆర్థికసాయం పంపిణీ చేశారు.

పేద పిల్లల భవితకు బంగారు బాట

సఖినేటిపల్లి: రాష్ట్రంలో పేద పిల్లల భవితకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బంగారు బాటలు వేస్తున్నారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం కేశవదాసుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న అమ్మ ఒడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలకు చెక్కును అందజేశారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, ఎంఈవో డి.కిషోర్‌కుమార్, ఎంఈవో-2 మద్దాలి వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కె.చంద్రశేఖర్, ఎంపీటీసీ-1 బెల్లంకొండ సత్యవతి, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు వై.చిట్టిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వంగవీటి రంగా

- ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఘన నివాళి
- వాడవాడలా వంగవీటి జయంతి

కొత్తపేట: పేద వర్గాల పెన్నిధిగా వంగవీటి మోహనరంగా ప్రజల హృదయాలను చూరగొన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వంగవీటి మోహనరంగా జయంతిని పురస్కరించుకుని మండలంలోని వానపల్లి రంగా సెంటర్‌లో రంగా విగ్రహానికి జగ్గిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాలపై కొందరు రాజకీయ శక్తులు, దుష్టశక్తుల ఆగడాలను చూసి చలించి వారి తరఫున నిరంతర పోరాటం చేశారన్నారు. ఆ పోరాటంలో దుష్టశక్తుల దాడికి బలైపోయారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్గన గంగాధరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, పల్లాలమ్మ దేవస్థానం చైర్మన్ కామిశెట్టి అమ్మన్న, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకుడు బండారు దొరబాబు, జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ కుర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో వంగవీటి మోహనరంగాకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాపు సామాజిక వర్గం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వాడపాలెంలో వంగవీటి రంగా విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, స్థానిక పాతబస్టాండ్ సెంటర్లో జనసేన ఇన్‌చార్జ్ బి.శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అవిడిలో ఎంపీటీసీ దూళి సూరిబాబు వాడపాలెంలో పి.త్రిమూర్తి శ్రీనివాస్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. పలు గ్రామాల్లో స్థానిక కాపు నాయకులు రంగా విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే చిట్టిబాబు

పి.గన్నవరం: మహనీయుల ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా స్థానిక అక్విడెక్టు పార్కులో ఆయన విగ్రహానికి చిట్టిబాబు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అలాగే విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు, మాజీ సీఎం కొణిజేటి రోశయ్యల జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు చిట్టిబాబు నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారునాయుడు, నాయకులు అడ్డగళ్ల శ్రీను, దేశిరాజు సీతారామయ్య, చిట్టాల ఆర్యశ్రీను, దొమ్మేటి దుర్గారావు, ఎన్.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


పి.గన్నవరంలో రంగా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

అలాగే అక్విడెక్టు పార్కులో కాపు సంక్షేమ సంఘ నాయకుడు అడ్డగళ్ల వెంకటసాయిరామ్ రంగా జయంతిని నిర్వహించారు. నాయకులు అంబటి కోటేశ్వరరావు, కొమ్మూరి మల్లిబాబు, నల్లా పెద కాపు, కర్రి బాబూరావు, ఆదిమూలం సూరయ్యకాపు, తోలేటి సత్తిబాబు, సరెళ్ల అప్పారావు, దూనబోయిన రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో..

ఆత్రేయపురం: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వంగవీటి రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని లొల్ల, మెర్లపాలెం, ర్యాలి, వాడపల్లి, ఆత్రేయపురం, వెలిచేరు, మెర్లపాలెం, ర్యాలి తదితర గ్రామాల్లో రంగా చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయా గ్రామాల్లో స్వీట్లు పంచి వేడుకలు జరుపుకొన్నారు.


కేశవదాసుపాలెంలో రంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న నాగేంద్రకుమార్

కేశవదాసుపాలెంలో..

సఖినేటిపల్లి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని అంతర్వేదికర మాజీ సర్పంచ్ పోతురాజు నాగేంద్రకుమార్ అన్నారు. మంగళవారం కేశవదాసుపాలెం కాలువమొగ సెంటర్లో రత్న మెమోరియల్ ఎస్సీ సంక్షేమ సంఘం సహకారంతో నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో రంగా జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి నాగేంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు గెడ్డం అమ్ములు, ఉండపల్లి అంజి, దూది త్రినాథ్, గన్నాబత్తుల సత్యనారాయణ, యెనుముల సత్యనారాయణ, కొండా జాన్‌బాబు, చొప్పల బాబూరావు, రత్న ఎస్సీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.


పెదపట్నంలంకలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

పెదపట్నంలంకలో..

మామిడికుదురు: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసిన వంగవీటి మోహనరంగా చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము శ్లాఘించారు. రంగా జయంతిని పురస్కరించుకుని మంగళవారం పెదపట్నంలంకలో ఉన్న విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. రంగా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కొమ్ముల సూరిబాబు, బండారు బాబులు, కొమ్ముల గోపాలకృష్ణ, పినిశెట్టి ప్రసాదు, కొమ్ముల అబ్బుగిరి, బొరుసు సతీష్ పాల్గొన్నారు. జనసేన నేతలు అడబాల తాతకాపు, కొమ్ముల జంగమయ్య, జాలెం శ్రీనివాసరాజు పెదపట్నంలంకలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. బి.దొడ్డవరం, పాశర్లపూడిలంక, మామిడికుదురు తదితర గ్రామాల్లో కూడా రంగా జయంతిని ఘనంగా నిర్వహించారు.


ఆలమూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు పంచుతున్న ప్రభాకరరావు తదితరులు

అంబాజీపేటలో..

అంబాజీపేట: నేటి యువత వంగవీటి మోహన రంగా ఆశయాలకు అనుగుణంగా వాటి సాధనలో యువత నడుచుకోవాలని పలువురు నాయకులు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ ఎదురుగా రంగా జయంతి వేడుకలను సూదాబత్తుల రాము ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. రంగా విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గణపతి వీరరాఘవులు, అప్పన శ్రీను, చప్పిడి సుబ్రహ్మణ్యం, రవణం రాము, శిరిగినీడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో..

ఆలమూరు: వంగవీటి రంగా జయంతి వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలమూరులో శ్రీకృష్ణదేవరాయ మండల కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చల్లా నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో వివిధ పార్టీలకు చెందిన కాపు నేతలు, అభిమానులు పాల్గొన్నారు. కాపు నేతలు తొలుత రంగా విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారంతా కేక్ కట్‌చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పేదల పాలిట పెన్నిధి రంగా 'అమర్‌రహే' అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కాపు సంఘ నేతలు రామానుజుల శేషగిరిరావు, ఉండమట్ల బూరయ్య, చల్లా భూషణం, చిన్నం హరినాధబాబు, కోలా నాని తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: వంగవీటి మోహనరంగా జయంతిని అయినవిల్లిలో బీజేపీ, జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు.

వానపల్లిలో రంగా విగ్రహావిష్కరణ

కొత్తపేట: మండలంలోని వానపల్లి మాలకొండయ్య నగర్‌లో దివంగత వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఏపీ-తెలంగాణా రాధా-రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి) రంగా విగ్రహాన్ని సమర్పించగా ఎంకే నగర్ గ్రామ పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పారు. విగ్రహాన్ని కాళ్లపాలెం బుజ్జి ఆవిష్కరించగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి విశిష్టఅతిథిగా, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆ పేదల కోసం పోరాడుతూ రంగా అశువులు బాసారని అన్నారు. ఆ మహనీయుని విగ్రహం ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, రాష్ట్ర కాపు నాయకులు ఆకుల రామకృష్ణ, కల్వకొలను తాతాజీ, స్థానిక సర్పంచ్ పల్లి భీమారావు, డీసీసీబీ పర్సన్ బండారు సత్తిరాజు, పళ్లాలమ్మ దేవస్థానం చైర్మన్ కామిశెట్టి అమ్మన్న, నియోజకవర్గ రాధా-రంగా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మేడిద సతీష్, విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


వానపల్లిలో నూతనంగా ఆవిష్కరించిన రంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

వాడబోది డ్రైన్‌పై కల్వర్టు నిర్మాణానికి చర్యలు

మామిడికుదురు: పాశర్లపూడిలంక-లూటుకుర్రు గ్రామాల మధ్యలో శిథిలావస్థకు చేరుకున్న పైప్ కల్వర్టు స్థానే నూతన కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చెప్పారు. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబుతో కలిసి కలెక్టర్ శిథిలస్థితికి చేరిన కల్వర్టును మంగళవారం పరిశీలించారు. అక్కడ నెలకొన్న పరిస్థితుల్ని ఎమ్మెల్యే, చిట్టిబాబు, జెడ్పీటీసీ అంజిబాబు, స్థానిక సర్పంచ్‌లు తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, అడబాల తాతకాపు కలెక్టర్‌కు వివరించారు. కల్వర్టు నిర్మాణానికి రూ.1.10 కోట్ల వ్యయం అవుతుందని డ్రైనేజ్ శాఖాధికారులు వివరించారు. సాధ్యమైనంత త్వరగా కల్వర్టు నిర్మాణానికి కార్యాచరణ చేపడతామని కలెక్టర్ చెప్పారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి చేపట్టిన ఫిల్లింగ్ పనుల్ని పరిశీలించారు. మామిడికుదురు శివారు కొర్లగుంట ఏటిగట్టు దిగువన పాటురేవు పాయపై నిర్మిస్తున్న కాజ్‌వేను కలెక్టర్ శుక్లా, ఎమ్మెల్యే చిట్టిబాబు, జెడ్పీటీసీ అంజిబాబు పరిశీలించారు. వారం రోజుల్లో పనుల్ని పూర్తి చేయాలని జాతీయ రహదారుల విభాగం అధికారుల్ని ఆదేశించారు. కాజ్‌వే వద్ద వరద ప్రవాహం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రవాహాన్ని తట్టుకునే విధంగా పటిష్టంగా పనులు చేపట్టాలన్నారు. కాజ్‌వేకు ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్‌తో బెర్ములు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన కాజ్‌వేపై నుంచి భారీ వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ట్రైనీ కలెక్టర్ ఫకీర్ జైన్, అప్పనపల్లి సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, ఎంపీటీసీ బొంతు నీలిమ, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ నేతలు కొమ్ముల రాము, పిచ్చిక చిన్న, గెడ్డం వెంకటేశ్వరరావు ఉన్నారు.


శిథిలావస్థకు చేరిన కల్వర్టును పరిశీలిస్తున్న కలెక్టర్ శుక్లా, ఎమ్మెల్యే చిట్టిబాబు

పార్టీతో పనిలేదు.. అర్హులైతే చాలు

కొత్తపేట: మండలంలోని వానపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాల వారిని ఆప్యాయంగా పలకరించారు. గడప గడపనా లబ్ధిదారులు తమకు వర్తించిన సంక్షేమ పథకాలను ఆనందంగా వివరించారు. ప్రభుత్వ పథకాలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పలు వీధుల్లో స్థానికులు జగ్గిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ వివిధ పథకాల ద్వారా సంక్షేమ లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగన్ ప్రభుత్వానిదేనన్నారు. తద్వారా నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారన్నారు. జగన్ ఆకాంక్షకు అనుగుణంగా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ జి.డేవిడ్‌రాజు, ఎంపీపీ ఎం.గంగాధరరావు, మండల కన్వీనర్ ఎం.వీరభద్రరావు, కె.అమ్మన్న, బి.రాజా, ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ డి.సత్యవేణి, ఎస్.లక్ష్మీపతిరావు, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని కష్టాలు ఎదురైనా సంక్షేమమే లక్ష్యం

పి.గన్నవరం: ఎన్ని కష్టాలు ఎదురైనా సీఎం జగన్ పేద ల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని నాగుల్లంకలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. సొసైటీ కమిటీ చైర్మన్ భీమాల సూరిబాబు, పార్టీ నాయకులు కారుపల్లి శ్రీను, మంగం చిట్టిబాబు, బొక్కా ఏడుకొండలు, చికిలే ప్రసాద్ తదితరులతో చిట్టిబాబు ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకున్నారు. సీఎం జగన్ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని కుటుంబాల వారీగా వివరిస్తూ పత్రాలు అందజేశారు. నాయకులు చికిలే వెంకటేశ్వరరావు, శ్యాంబాబు, ముడకల ఏసురత్నం, ఏడిద శ్రీను, పిల్లి మునసబు తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్రాతో యువతకు ఉపాధి

మామిడికుదురు: ఫిష్ ఆంధ్రా పథకం ద్వారా యువతకు జీవనోపాధి కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. నగరం క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో త్రీవీలర్ మొబైల్ వాహనాన్ని పెదపట్నంలంకకు చెందిన ఆకుమర్తి శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే అందించారు. ప్రధాన మంత్రి మత్స్యసంపద యోజన పథకం (పీఎంఎంఎస్‌వై) ద్వారా 60 శాతం సబ్సిడీపై ఈ వాహనం మంజూరైంది. రూ.4.49 లక్షలు విలువైన ఈ యూనిట్‌ను రూ.1.80 లక్షల సబ్సిడీతో అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. పీఎంఎంఎస్‌వై పథకం ద్వారా పలువురికి మొబైల్ వాహనాలు అందించామన్నారు. కార్యక్రమంలో ఫిషరీష్ జేడీ షేక్ లాల్‌మహ్మద్, మండల అధ్యక్షుడు కొమ్ముల రాము, అప్పనపల్లి ట్రస్టు బోర్డు సభ్యుడు కొమ్ముల సూచిబాబు, ఆకుమర్తి శ్రీను, తవిటికి వెంకన్నబాబు పాల్గొన్నారు.

మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్న సురక్ష

సఖినేటిపల్లి: అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలి పోకూడదన్న ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమం అని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం అంతర్వేదిపాలెం-1 సచివాలయం వద్ద అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపును ఆయన సందర్శించారు. క్యాంపు వద్ద ఆయన మాట్లాడుతూ, సాంకేతిక, ఇతర చిన్న కారణాల రీత్యా పథకాలు పొందకుండా మిగిలిపోయిన వారికి అధికారులు క్యాంపులో న్యాయం చేస్తున్నారన్నారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, రాజోలు ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజా రమణి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, సర్పంచ్ నల్లి లీలావతి, ఎంపీటీసీ మందపాటి రత్నం, ఎంపీడీవో జి.భీమారావు, తహసీల్దార్ వై.రామకుమారి, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ భాస్కర్, ఎంఈవో డి.కిషోర్‌కుమార్, నల్లి సురేంద్ర, ఈద రవిరెడ్డి పాల్గొన్నారు.

ఎల్.గన్నవరంలో..

పి.గన్నవరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఎల్.గన్నవరం-1, ఎల్.గన్నవరం-2 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం ద్వారా 697 ధ్రువీకరణ పత్రాలను చిట్టిబాబు ప్రజలకు అందజేశారు. 48 మందికి ఆధార్ సేవలు అందించారు. తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిట్టిబాబు మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి టి.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఎం.భారతి, సర్పంచ్ పసలపూడి రామకృష్ణ, సొసైటీ చైర్మన్ యన్నాబత్తుల ఆనంద్, నాయకులు నక్కా వెంకటేశ్వరరావు, మానుకొండ ప్రసాద్, దొమ్మేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


ఎల్.గన్నవరంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

వక్కలంకలో..

అంబాజీపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఇరుసుమండ, వక్కలంక సచివాలయాల వద్ద తహసీల్దార్ టి.మంగతాయారు, ఎంపీడీఓ కె.సత్యనారాయణ పర్యవేక్షణలో సర్పంచ్ వాసంశెట్టి రేవతి అధ్యక్షతన జగనన్న సురక్ష క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే మాటను సీఎం జగన్ నెరవేరుస్తున్నారన్నారు. పథకాలు అందుకోని వారిని గుర్తించి వారికీ పథకాలు వర్తింపజేసేందుకే తాజాగా జగనన్న సురక్ష అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, ఎంపీటీసీలు బుడితి సత్యనారాయణమ్మ, పిల్లి సత్యవేణి, వాసంశెట్టి పెదబాబు, నాగాబత్తుల సత్యానందం, దొమ్మేటి రాధా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అంతర్వేదిపాలెం-1 సచివాలయం వద్ద జగనన్న సురక్ష క్యాంపులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాపాక

గ్యాస్ సిలిండర్ లీకై అగ్ని ప్రమాదం

రావులపాలెం: మండలంలోని దేవరపల్లి శివారు మట్టలదొడ్డిలో మంగళవారం ఉదయం గ్యాస్ సిలిండర్ లీకై జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పూరి పాక మంటల్లో దగ్ధమయింది. స్థానికులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన విత్తనాల వీరభద్రం తన ఇంటిలో గ్యాస్ సిలిండర్ అయిపోవడంతో కొత్త సిలిండర్ తెచ్చి మార్చాడు. అయితే రెగ్యులేటర్ వద్ద సక్రమంగా అమర్చకపోవడంతో గ్యాస్ స్టవ్ వెలిగించడంతో మంటలు అంటుకున్నాయి. క్షణాల్లో పాకకు మంటలు అంటుకోవడంతో మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో కొత్తపేట అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే మంటల్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపకాధికారి పి.శ్రీనివాస్ సిబ్బందితో సంఘటన ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.1.50 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్టు ఫైర్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. జరిగిన ప్రమాదంపై వివరాలు నమోదు చేసుకుని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్టు తహసీల్దారు బి.మృత్యుంజయరావు తెలిపారు.


అగ్నిప్రమాద బాధితులకు సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

బాధితులకు ఎమ్మెల్యే సాయం

మట్టలదొడ్డిలో జరిగిన అగ్నిప్రమాదం విషయం తెలియగానే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సంఘటన ప్రాంతానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. రూ.15 వేల నగదును సాయంగా అందజేశారు. అలాగే బియ్యం, దుస్తులు అందజేశారు. బాధితులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి రావలసిన నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన

సఖినేటిపల్లి: అంతర్వేదిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలను ఎంఈవో-1 డి.కిషోర్ కుమార్, ఎంపీడీవో జి.భీమారావులు మంగళవారం సందర్శించారు. ఈ మేరకు నాడు-నేడు పథకంలో సమకూరిన ఫర్నిచర్‌ను వారు పరిశీలించారు. వెంట బోధన సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్

మామిడికుదురు: పాశర్లపూడి అమ్మ సూపర్ మార్కెట్ వెనుక వైపు గొడౌన్‌లో పేకాడుతున్న ఏడుగురిని మంగళవారం అరెస్టు చేశామని నగరం ఎస్సై షేక్ జానీ భాషా తెలిపారు. వారి వద్ద నుంచి రూ.12,800 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, జూదం ఆడుతున్న ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. వీటికి సంబంధించిన ఏ సమాచారం ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

'అల్లూరి'ని స్ఫూర్తిగా తీసుకోవాలి

సఖినేటిపల్లి: మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం అంతర్వేదిపాలెంలో ఆయన విగ్రహం వద్ద జయంతి సందర్భంగా ఎమ్మెల్యే రాపాక, సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ నల్లి లీలావతి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, ఎంపీటీసీ మందపాటి రత్నం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంబాజీపేట: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తిని విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట ఎంపీపీ కార్యాలయంలో అల్లూరి జయంతి నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కె.పెదపూడిలో తిరుమనాథం వారి వీధిలో అల్లూరి జయంతి వేడుకలను గుంటూరి మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

కొత్తపేట: త్యాగానికి, ధైర్యానికి మారుపేరు విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు అని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వానపల్లిలో అల్లూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు, ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాడపాలెంలో బీజేపీ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి నిర్వహించారు.

మామిడికుదురు: విప్లవవీరుడు అల్లూరి పోరాటం అనితర సామాన్యమైనదని బీజేపీ నేతలు కీర్తించారు. సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని మగటపల్లిలో అల్లూరి చిత్రపటానికి బీజేపీ నేతలు, అప్పనపల్లిలో ఉన్న విగ్రహానికి స్థానికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సఖినేటిపల్లి: మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి జంపన బుజ్జిరాజు అన్నారు. సఖినేటిపల్లి క్షత్రియ కల్యాణ మండపం వద్ద సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి బుజ్జిరాజు నివాళులర్పించారు. అంతర్వేదిపాలెంలో సీతారామరాజు విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేశారు.

పి.గన్నవరం: అల్లూరి జయంతిని మండల క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో స్థానిక అక్విడెక్టు పార్కులో ఘనంగా నిర్వహించారు. వారు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పి.గన్నవరం, రాజులపాలెం గ్రామాల్లో అల్లూ రి విగ్రహాలకు బీజేపీ మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా నివాళులర్పించారు.


అంతర్వేదిపాలెంలో సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాపాక

మలికిపురం: దిండిలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంవీఎన్ జేఎస్ అండ్ ఆర్వీఆర్ ప్రభుత్వం ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ఆవరణలో మన్యం వీరుడు అల్లూరి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలోని పలు గ్రామాల్లో అల్లూరి యూత్ ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్రేయపురంలో నంబూరి వెంకట రామరాజు ఆధ్వర్యంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ముదునూరి రామరాజు, మాజీ ఎంపీపీ పీఎస్‌రాజు, పచ్చమట్ల రాజగోపాలరాజు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేశారు.

అయినవిల్లి: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని నేదునూరులో మంగళవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. నేదునూరులో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.